
TELANGANA RISING 2047

# T-SAT టైమ్స్

E-Magazine from T-SAT NETWORK


డిసెంబర్ 2025

Vol. VIII, Issue 02























టి-సాట్ అందిస్తున్న ఉద్యోగ సమాచారంతో..

టి-సాట్ గతవార ప్రసార విశేషాలు మళ్ళీ మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

టైమ్స్
E-Magazine from T-SAT NETWORK

TSAT.TV
DECEMBER 2025
Vol. VIII, Issue 02
http:softnet.telangana.gov.in



## ఇ-మ్యాగజైన్



భారత రాజ్యాంగం మన దేశానికి సర్వోత్కృష్ట చట్టం. ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం. ఇది హక్కులు, విధులు, ప్రజాస్వామ్య ప్రక్రియను ప్రేరేపిస్తుంది. ప్రాంతాలు, భాషలలోని వైవిధ్యాన్ని, ఐక్యత పట్ల గౌరవాన్ని ప్రోత్సహిస్తుంది. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం అనే పదాలకు బలాన్ని చేకూరుస్తుంది. అంతేకాదు, భారత ప్రభుత్వ నిర్మాణం ఎలా ఉండాలో, పరిపాలన ఎలా జరగాలో ఉదహరిస్తూ శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల ఏర్పాటు, అధికారాలు, బాధ్యతలు, వాటి మధ్య సమన్వయం ఎలా ఉండాలో నిర్దేశిస్తుంది. 1947 ఆగస్ట్ 29న డా. బి. ఆర్. అంబేద్కర్ అధ్యక్షతన ప్రారంభమయిన డ్రాఫ్ట్ కమిటీ సరిగ్గా 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల సుదీర్ఘ సమయంలో రచించిన రాజ్యాంగం 1949 నవంబరు 26 న ఆమోదించబడి 1950 జనవరి 26 నుండి అమలుకు నోచుకుని సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగంగా అవతరించింది. ఆమోదింపబడిన రోజైన నవంబరు 26న ప్రతీ సంవత్సరం రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ఈ రోజున మనం మన రాజ్యాంగం నిర్దేశించిన వ్యక్తిత్వ గౌరవాన్ని, జాతీయ సమైక్యతను, సాంస్కృతిక సౌభ్రాతృత్వాన్ని పెంపొందిద్దాం. దేశ ఔన్నత్యం ఇనుమడించేలా

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*

- తెలంగాణ పాఠశాల విద్యా శాఖ: విలువల విద్య కార్యక్రమాలు
- రాజ్యాంగ దినోత్సవం: టి-సాట్ ప్రత్యేక ప్రత్యక్ష కార్యక్రమం
- ఉపాధ్యాయ అర్హత పరీక్ష: ప్రత్యేక అవగాహన తరగతులు
- ప్రతీ పరీక్షకు పరిష్కారం "జనరల్ స్టడీస్ ఫర్ ఆల్" కంటెంట్
- ఐబిపిఎస్ గ్రామీణ బ్యాంకు ఉద్యోగాలు: టి-సాట్ పాఠాలు
- ఔత్సాహిక ఉద్యోగార్థుల కోసం ఉద్యోగావకాశాల సమాచారం
- ఆరోగ్యమిత్ర: ఇన్ఫెక్షన్ల నుండి లంగ్స్ ను ఎలా కాపాడుకోవాలి?
- రైతుమిత్ర: యాసంగి ఆముదం రకాలు, యాజమాన్య పద్ధతులు
- చరిత్రలో ఈ రోజు: ఈ వారం తేదీల ప్రాముఖ్యతలు
- వ్యవసాయం: రబీ పంటలలో పోషక యాజమాన్యం
- టి-సాట్ నెట్వర్క్ వచ్చే వారం కార్యక్రమాల సమాచారం

## తెలంగాణ పాఠశాల విద్యా శాఖ: విలువల విద్య కార్యక్రమాలు



తెలంగాణ పాఠశాల విద్యా శాఖ రాష్ట్ర వ్యాప్తంగా ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియెట్ వరకు విద్యను అభ్యశిస్తున్న విద్యార్థులనుద్దేశించి ప్రత్యేక ప్రత్యక్ష కార్యక్రమాలను టి-సాట్ వేదికగా ప్రసారం చేస్తోంది. ముఖ్యంగా విద్యాభివృద్ధి, కౌమార భద్రత, సాధికారత, జీవన నైపుణ్యాలు, విలువల విద్య, మానసిక శ్రేయస్సు గురించి చైతన్యం కలిగిస్తోంది. గత సోమవారం నుండి శుక్రవారం జరిగిన ప్రత్యక్ష కార్యక్రమాలను పరిశీలిద్దాం. సోమవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు చదువుతో పాటు మంచి సంభాషణ, ఇతరులతో మర్యాద ఎలా పాటించాలి మొదలైన అంశాలపై సైట్ సభ్యులు, ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. మంగళవారం నాడు భాషా అమలు కార్యక్రమంలో భాగంగా ఆరు, ఏడు తరగతి చదువుతున్న హిందీ భాషా విద్యార్థులకు కష్టమైన పదాలను సులభంగా ఎలా అర్థం చేసుకోవచ్చో ఎస్సీఈఆర్టీ ఉపాధ్యాయులు వివరించారు. బుధవారం ప్రతీ సంవత్సరం........

### IBPS

ఐబిపిఎస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉన్న గ్రామీణ బ్యాంకులలో క్లెరికల్, ఆఫీసర్ పోస్టులకు గాను జరుగుతున్న పోటీ పరీక్షలను ఉద్దేశించి టి-సాట్ అవగాహన తరగతులను

**Continued on page 07**

### TGTET

ఉపాధ్యాయ అర్హత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు రాష్ట్రంలో జరిగే ఉపాధ్యాయ ఉద్యోగాలను సాధించడానికి వీలవుతుందనే సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జనవరి

**Continued on page 03**

### GENREAL STUDIES

జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ శీర్షికన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించే అన్ని రకాల పోటీ పరీక్షలకు శిక్షణా తరగతులను టి-సాట్ రూపొందించి ప్రసారం

**Continued on page 05**

### AROGYAMITHRA

చలికాలంలో వాతావరణంలోని తేమ వలన ఎక్కువగా వైరస్ లు ఉత్పన్నమయి ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు వస్తాయని సీనియర్ పల్మనాలజిస్ట్ కన్సల్టెంట్,

**Continued on page 09**

### RAITHUMITHRA

ఆముదం పంటను దాదాపు 8 లక్షల హెక్టార్ల విస్తీర్ణం, 15 లక్షల టన్నుల ఉత్పత్తితో భారతదేశం మొదటి స్థానంలో ఉందని ఈ వారం రైతుమిత్ర కార్యక్రమంలో వ్యవసాయ

**Continued on page 10**

SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

నవంబరు 26న జరుపుకునే రాజ్యాంగ దినోత్సవం పై అవగాహన కల్పించారు ఎస్సీఈఆర్టీ రిసోర్స్ పెర్సన్స్. గురువారం నాడు “చట్టపరమైన అక్షరాస్యత – ఫిర్యాదులు, పరిష్కారాలు” అనే అంశంపై, అలాగే శుక్రవారం “ఒత్తిడి నిర్వహణ–సమస్య పరిష్కారం, విమర్శనాత్మక ఆలోచన” అనే అంశంపై సమగ్ర శిక్ష సభ్యులు అవగాహన కల్పించారు.

## రాజ్యాంగ దినోత్సవం: టి–సాట్ ప్రత్యేక ప్రత్యక్ష కార్యక్రమం




నవంబరు 26, రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని టి–సాట్ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రసారం చేసింది. “రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని మనం గౌరవిస్తే, అది మనల్ని రక్షిస్తుంది” అనే అంశంపై జరిగిన కార్యక్రమంలో లెట్ అజ్ ఓట్ సభ్యులు పాల్గొని సమగ్ర అవగాహన కల్పించారు. విరాట్ ఇంటగ్రల్ ఆర్ అండ్ డి ఫౌండేషన్ సీఈఓ అండ్ డైరెక్టర్, లెటజ్ వోట్ వోలంటీర్ డాక్టర్ అమరనాధ రెడ్డి మంచూరి మాట్లాడుతూ సార్వభౌమాధికారం, సోదరభావం, వసుధైవ కుటుంబకం అంటే ఏమిటి? హక్కులు – కర్తవ్యాల మధ్య సమతుల్యం ఎలా పాటించాలో వివరించారు. ఆస్కో కమ్యూనిటీ ఫౌండర్ అండ్ సీఈఓ, లెటజ్ వోట్ వోలంటీర్ ప్రీతి మిట్టెల్ ప్రాథమిక హక్కుల గురించి విద్యార్థులు ఎందుకు శ్రద్ధ వహించాలి? ఓటు విలువ, రాజ్యాంగంలోని హక్కుల పట్ల అవగాహన కల్పించారు. నెట్ షీల్డ్ టెక్నాలజీస్ ఫౌండర్ అండ్ సీఈఓ, శ్రీనివాస్ రేపల్లె “క్రియాశీల పౌరుడు: ప్రాథమిక విధులు, జాతీయ సార్వభౌమాధికారం” అనే అంశాన్ని సమగ్రంగా వివరించారు.

## చరిత్రలో ఈ రోజు నవంబర్ 24

- స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రా బ్యాంకు వ్యవస్థాపకుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య జననం – 1880
- పార్లమెంటులో బాబ్రీ మసీదు కూల్చివేతపై దర్యాప్తు చేసిన లిబర్హాన్ కమిషన్ నివేదికతో పాటు ప్రభుత్వ పట్టికలు చర్య తీసుకున్న నివేదిక – 2009
- ఛార్లెస్ డార్విన్ తన "ఆరిజిన్ ఆఫ్ స్పీసీస్" ను ప్రచురించాడు – 1859
- భారతీయ రచయిత్రి, ఉద్యమకారిణి అరుంధతీ రాయ్ పుట్టినరోజు – 1961
- ఇంగ్లాండుకు చెందిన మాజీ క్రికెట్ క్రీడాకారుడు ఇయాన్ బోథం పుట్టినరోజు – 1955


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## ఉపాధ్యాయ అర్హత పరీక్ష: ప్రత్యేక అవగాహన తరగతులు




ఉపాధ్యాయ అర్హత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు రాష్ట్రంలో జరిగే ఉపాధ్యాయ ఉద్యోగాలను సాధించడానికి వీలవుతుందనే సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జనవరి మూడవ తేదీ నుంచి నెలాఖరు వరకు జరుగుతున్న టిజి టెట్ 2026 ను దృష్టిలో పెట్టుకొని టి-సాట్ నెట్వర్క్ నిపుణుల ఆధ్వర్యంలో రూపొందించిన అవగాహన తరగతులను ప్రతీ రోజు ప్రసారం చేస్తున్నది. గత వారం ఇవిఎస్ పేపర్ 1 లో హిస్టరీ అండ్ కల్చర్ ఆఫ్ ఇండియా, అవర్ ఫుడ్, అవర్ కంట్రీ, ఎయిర్, ఎకాడమిక్ స్టాండర్డ్స్ పాఠాలను ప్రసారం చేసింది. బయాలజీ పేపర్ 2లో భాగంగా సజీవ ప్రపంచం-వర్గీకరణ, కణం-కణజాలాలు, మొక్కల పోషణ, హ్యూమన్ డైజెస్టివ్ సిస్టమ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. శిశువికాసాభివృద్ధి లో పేపర్ 1&2లో ఇండివిడ్యువల్ డిఫరెన్సెస్, ఇంటలిజెన్స్ – థియరీస్, సోషియో ఎమోషనల్ డెవలప్మెంట్, పెర్సనాలిటీ మొదలైన పాఠ్యాంశాలను సమగ్రంగా నిపుణులు బోధించారు. తెలుగు పేపర్ 1లో సమాసాలు, అలంకారాలు, తెలుగు వ్యాఖ్యలు, భాషాభాగాలు మొదలైన పాఠాలు ప్రసారమయ్యాయి

| TGTET |
| --- |
| TG TET 2026 - PAPER-1 \| EVS - Our State Telangana \| T-SAT |
| TG TET 2026 - PAPER-2 \| Biology - మొక్కలు - భాగాలు - విత్తన వ్యాప్తి \| T-SAT |
| TG TET 2026 - PAPER-1&2 \|Child Development - Pedagogy: Learning Curve - Transfer of Learning \| T-SAT |
| TG TET 2026 - PAPER - \| \| తెలుగు - సంధులు (పార్ట్ -2) \| T-SAT |
| TG TET 2026 - PAPER-1 \| EVS - History & Culture of India \| T-SAT |
| TG TET 2026 - PAPER-2 \| Biology - సజీవ ప్రపంచం - వర్గీకరణ \| T-SAT |
| TG TET 2026 - PAPER-1 \| Psychology - Individual Differences (Part-1) \| T-SAT |
| TG TET 2026 - PAPER - \| \| తెలుగు - సమాసాలు \| T-SAT |
| TG TET 2026 - PAPER-1 \| EVS - Our Food \| T-SAT |
| TG TET 2026 - PAPER-2 \| Biology - కణం - కణాంగాలు - కణ విభజనలు \| T-SAT |
| TG TET 2026 - PAPER-1 \| Psychology - Individual Differences (Part-2) \| T-SAT |
| TG TET 2026 - PAPER - \| \| తెలుగు - అలంకారాలు \| T-SAT |
| TG TET 2026 - PAPER-1 \| EVS - Our Country \| T-SAT |
| TG TET 2026 - PAPER-2 \| Biology - మొక్కలలో పోషణ - కిరణజన్య సంయోగక్రియ \| T-SAT |
| TG TET 2026 - PAPER-1&2 \| Child Development Pedagogy - Intelligence - Theories (Part -1) \| T-SAT |
| TG TET 2026 - PAPER-1 \| EVS - Academic Standards, CCE \| T-SAT |

"తమకు ఇష్టమైన పనిని ఎవరైనా బాగానే చేస్తారు, కాని వివేకవంతులు తాము చేసే పనిని ఇష్టంగా మార్చుకుంటారు" – గౌతమ బుద్ధుడు

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## TGTET

| |
|---|
| TG TET 2026 - PAPER-1&2 \| Child Development Pedagogy - Intelligence - Theories (Part -1) \| T-SAT |
| TG TET 2026 - PAPER - \| \| తెలుగు - వాక్యాలు \| T-SAT |
| TG TET 2026 - PAPER-1 \| EVS - Air \| T-SAT |
| TG TET 2026 - PAPER-2 \| Biology - Plant Fibers - Reproduction in Plants \| T-SAT |
| TG TET 2026 - PAPER-1&2 \| Child Development Pedagogy - Intelligence - Theories (Part -2) \| T-SAT |
| TG TET 2026 - PAPER - 1 \| భాషా భాగాలు \| T-SAT |
| TG TET 2026 - PAPER-1 \| EVS - Academic Standards, CCE \| T-SAT |
| TG TET 2026 - PAPER-2 \| Biology - Human Digestive System, Respiratory System & Circulatory System |
| TG TET 2026 - PAPER-1&2 \| Child Development Pedagogy - Piaget Language Development \| T-SAT |
| TG TET 2026 - PAPER - 1 \| ఛందస్సు \| T-SAT |
| TG TET 2026 - PAPER-1 \| EVS - Environmental Studies Scope & Objectives \| T-SAT |
| TG TET 2026 - PAPER-2 \| Chemistry - Secretes In Chemistry \| T-SAT |
| TG TET 2026 - PAPER-1&2 \| Child Development Pedagogy - Socio Emotional Development \| T-SAT |
| TG TET 2026 - PAPER - 1 \| ఛందస్సు (పార్ట్-2) \| T-SAT |

## చరిత్రలో ఈ రోజు నవంబర్ 25

- అంతర్జాతీయ శాకాహారుల దినోత్సవం (ప్రపంచ నాన్ వెజ్ నివారణ దినం)
- అంతర్జాతీయ స్త్రీ హింసా వ్యతిరేక దినము
- మిద్దె రాములు (ఒగ్గు కథ) వర్ధంతి – 2010
- ప్రముఖ వాయులీన విద్వాంసుడు, ద్వారం వెంకటస్వామి నాయుడు మరణం – 1964
- వై.బి.చవాన్ మరణం (మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి) – 1984

"మనలోని అహంకారం అందరినుండి దూరం చేస్తుంది, అందుకే అది దరిచేరకుండా చూసుకోవాలి" – అబ్దుల్‌కలాం

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## ప్రతీ పరీక్షకు పరిష్కారం "జనరల్ స్టడీస్ ఫర్ ఆల్" కంటెంట్




జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ శీర్షికన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించే అన్ని రకాల పోటీ పరీక్షలకు శిక్షణా తరగతులను టి-సాట్ రూపొందించి ప్రసారం చేస్తున్న సంగతి తెలిసిందే. టి-సాట్ నెట్వర్క్ నిపుణ, విద్య ఛానళ్ళలో ప్రతీ రోజు ప్రసారం అవుతున్న శిక్షణా తరగతులను ఔత్సాహిక అభ్యర్ధులు అవగాహన చేసుకోగలిగితే నూటికి నూరు శాతం ఉద్యోగావకాశాన్ని పొందవచ్చు. గత వారం ప్రసారాలలో ప్రధానంగా బయోసైన్స్, తెలంగాణ ప్రాచీన చరిత్ర, ప్రపంచ భూగోళశాస్త్రం, తెలంగాణ ఎకానమీ పాఠ్యాంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. బయోసైన్స్ లో డిసీజెస్, సైటాలజీ, ప్లాంట్ సైకాలజీ వంటి అంశాలు ప్రసారమయ్యాయి. టిజి హిస్టరీలో వేములవాడ చాళుక్యులు, ముదిగొండ చాళుక్యులు, కాకతీయులు పాఠ్యాంశాలను నిపుణులు బోధించారు. వరల్డ్ జాగ్రఫీలో జియోమార్ఫాలజీ, క్లైమాటాలజీ, ఓసేనోగ్రఫీ వంటి పాఠాలు ప్రసారమయ్యాయి. టిజి ఎకానమీలో భాగంగా పరిశ్రమలు, సేవా రంగాలపై నిపుణులు సమగ్రంగా అవగాహన చేశారు.

## GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

| |
|---|
| General Science - Biology - Diseases (వ్యాధులు - సంక్రమణ) (Part-1) \| GS for All CE \| T-SAT |
| World Geography - Solar System (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Economy - Agriculture (Pashuposhana) (Part-4) \| General Studies for All CE \| T-SAT |
| Telangana History (Ancient) - Vishnu kundins (విష్ణు కుండినులు)(Part-1) \| General Studies for All CE |
| General Science - Biology - Diseases (వ్యాధులు - సంక్రమణ) (Part-2) \| GS for All CE \| T-SAT |
| World Geography - Solar System (Part-3) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana History (Ancient) - Vishnu kundins (Part-2) \| General Studies for All Competitive Exams |
| Telangana Economy - Industries & Services (Part-1) \| General Studies for All Competitive Exams |
| Telangana Economy - Industries & Services (Part-2) \| General Studies for All Competitive Exams |
| General Science - Biology - Cytology (కణజీవ శాస్త్రం) (Part-1) \| GS for All CE \| T-SAT |
| Telangana History (Ancient) - వేములవాడ చాళుక్యులు (పార్ట్-1) \| General Studies for All CE \| T-SAT |
| World Geography - Geomorphology (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| General Science - Biology - Cytology (కణజీవ శాస్త్రం) (Part-2) \| GS for All CE \| T-SAT |
| Telangana History (Ancient) - వేములవాడ చాళుక్యులు (పార్ట్-2) \| General Studies for All CE \| T-SAT |
| Telangana History (Ancient) - ముదిగొండ చాళుక్యులు \|\| General Studies for All CE \|\| T-SAT |
| General Science - Biology - Classification Of Plants (మొక్కల వర్గీకరణ) \| GS for All CE \| T-SAT |

"మనిషికి ఆభరణం మంచి వ్యక్తిత్వం, ఎన్ని అడ్డంకులు వచ్చినా ఆ ఆభరణాన్ని మనం చేజార్చుకోకూడదు" –

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

# GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

| |
|---|
| World Geography - Climatology (P-1) (శీతోష్ణస్థితి శాస్త్రము) \| General Studies for All C.E \| T-SAT |
| Indian Geography- Industries (పరిశ్రమలు)(Part-4) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| World Geography - Climatology (P-2) (శీతోష్ణస్థితి శాస్త్రము) \| General Studies for All C.E \| T-SAT |
| General Science - Biology - Plant Physiology (వృక్ష శరీరధర్మ శాస్త్రం)(Part-1) \| Studies for All C.E |
| Telangana History (Ancient) - Kakateeyulu (కాకతీయులు)(పార్ట్-1) \| General Studies for All CE \| T-SAT |
| Indian Geography- Industries (పరిశ్రమలు)(Part-5) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| General Science - Biology - Plant Physiology (వృక్ష శరీరధర్మ శాస్త్రం) (Part-2) \| Studies for All CE |
| Telangana History (Ancient) - Kakateeyulu (కాకతీయులు)(పార్ట్-2) \| General Studies for All CE \| T-SAT |
| World Geography – Oceanography (సముద్ర శాస్త్రం) (Part-1) \| General Studies for All CE \| T-SAT |
| Indian Economy - Indian Service Sector (Part-1) \| General Studies for All Competitive Exams \|\| T-SATa |

## చరిత్రలో ఈ రోజు- నవంబర్ 26

- ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినం
- భారత జాతీయ న్యాయ దినోత్సవం
- డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం, (రక్షణ మంత్రికి శాస్త్రీయ సలహాదారు) భారత్ రత్న కోసం ఎంపికయ్యారు – 1997
- టి టి కృష్ణమాచారి జన్మదినం (స్వాతంత్ర్య సమరయోధుడు) – 1899
- ముంబైలోని తాజ్ హోటల్, ఒబెరాయ్ హోటల్ & నరిమన్ హౌస్‌పై టెర్రరిస్ట్స్ దాడి – 2008
- స్వతంత్ర భారత రాజ్యాంగం ఆమోదించబడింది – 1949
- ఊబకాయ వ్యతిరేక దినం

"తన మీద తనకు విశ్వాసం ఉన్న వారు బలవంతులు, సందేహాలతో సతమతమయ్యే వారు బలహీనులు" – స్వామి వివేకానంద

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

## ఐబిపిఎస్ గ్రామీణ బ్యాంకు ఉద్యోగాలు: టి–సాట్ పాఠాలు



ఐబిపిఎస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉన్న గ్రామీణ బ్యాంకులలో క్లెరికల్, ఆఫీసర్ పోస్టులకు గాను జరుగుతున్న పోటీ పరీక్షలను ఉద్దేశించి టి–సాట్ అవగాహన తరగతులను రూపొందించి ప్రసారం చేస్తుంది. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్ర అభ్యర్ధులను దృష్టిలో పెట్టుకొని ప్రసారం చేస్తున్న అవగాహన తరగతులకు విశేషమైన ఆదరణ లభిస్తోంది. టి–సాట్ నిపుణ, విద్య ఛానళ్ళలో ప్రసారమవుతున్న శిక్షణ తరగతులలో గత వారం క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, జనరల్ ఇంగ్లీష్, న్యూమెరికల్ అబిలిటీ పాఠ్యాంశాలపై నిపుణులు సమగ్ర అవగాహన కల్పించారు. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ లో మెన్సురేషన్ నాలుగు భాగాలు, టైమ్ అండ్ డిస్టేన్స్ రెండు భాగాలు, ఏవరేజ్ రెండు భాగాలు ప్రసారం కాగా జనరల్ ఇంగ్లీష్ లో రూట్ వర్డ్స్, సినానిమ్స్ అండ్ ఏంటోనిమ్స్, పేరా జంబుల్స్, రీడింగ్ కాంప్రహెన్షన్, కరెక్షన్ ఆఫ్ సెంటెన్సెస్ పాఠ్యాంశాలను వివరించారు. న్యూమెరికల్ ఎబిలిటీలో భాగంగా ఎల్.సి.ఎమ్, ప్రోగ్రెషన్, స్క్వేర్ రూట్స్ అండ్ క్యూబ్ రూట్స్ పాఠాలను బోధించారు.

| IBPS |
| --- |
| IBPS Crash Course - Quantitative Aptitude - Heights And Distances \| T-SAT |
| IBPS Crash Course - General English - One Word Substitutions (Part-2) \| T-SAT |
| IBPS Crash Course - Pure Maths - Simplification \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Mensuration (Part-1) \| T-SAT |
| IBPS Crash Course - General English - Root Words (Part-1) \| T-SAT |
| IBPS Crash Course - Pure Maths - L.C.M - H.C.F (Part-1) \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Mensuration (Part-2) \| T-SAT |
| IBPS Crash Course - Pure Maths - L.C.M - H.C.F (Part-2) \| T-SAT |
| IBPS Crash Course - General English - Synonyms & Antonyms \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Mensuration (Part-3) \| T-SAT |
| IBPS Crash Course - Pure Maths - L.C.M - H.C.F (Part-3) \| T-SAT |
| IBPS Crash Course - General English - Para - Jumbles \| T-SAT |
| IBPS Crash Course - General English - Reading Comprehension & Cloze Test \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Mensuration (Part-4) \| T-SAT |
| IBPS Crash Course - Pure Maths - L.C.M - H.C.F (Part-4) \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Time and Distance (Part-2) \| T-SAT |
| IBPS Crash Course - Pure Maths - Progressions (శ్రేఢులు) (Part-1) \| T-SAT |
| IBPS Crash Course - General English - Reading Comprehension \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Average (Part-1) \| T-SAT |
| IBPS Crash Course - General English - Correction of Sentences \| T-SAT |
| IBPS Crash Course - Pure Maths - Progressions (శ్రేఢులు) (Part-2) \| T-SAT |


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# ఔత్సాహిక ఉద్యోగార్థుల కోసం ఉద్యోగావకాశాల సమాచారం

## ఉద్యోగాలు :

కేరళ – హిందుస్థాన్ ఆర్గానిక్ కెమికల్స్ లిమిటెడ్ లో అప్రెంటిస్ పోస్టులు

నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ లో అసిస్టెంట్ మేనేజర్ పోస్టులు

న్యూఢిల్లీ – ఇండియా మెటియొరలాజికల్ డిపార్ట్మెంట్ మిషన్ మౌసమ్ లో ప్రాజెక్ట్ సైంటిస్ట్, సైంటిఫిక్ అసిస్టెంట్ తదితర పోస్టులు

న్యూఢిల్లీ –కేబినేట్ సెక్రటేరియట్ డైరెక్ట్ రిక్రూట్ మెంట్ లో డిప్యూటీ ఫీల్డ్ ఆఫీసర్  పోస్టులు

హైదరాబాద్ కాంచన్ బాగ్ యూనిట్ – భారత్ డైనమిక్స్ లిమిటెడ్ లో ట్రేడ్ అప్రెంటిస్ పోస్టులు

చెన్నై – సీఎస్ఐఆర్ – స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ రీసెర్చ్ సెంటర్ లో సైంటిస్ట్ పోస్టులు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో మేనేజర్, డిప్యూటీ మేనేజర్, రిలేషన్ షిప్ మేనేజర్  తదితర పోస్టులు

నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ లో స్పెషలిస్ట్ (గ్రేడ్–1, 3) పోస్టులు

బామర్ లారీ అండ్ కంపెనీ లిమిటెడ్ లో డిప్యూటీ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, జూనియర్ ఆఫీసర్ తదితర పోస్టులు

ప్రభుత్వ సంస్థ రైట్స్ లిమిటెడ్ లో అసిస్టెంట్ మేనేజర్ పోస్టులు

సీఎస్ఐఆర్–సెంట్రల్ ఎలక్ట్రోకెమికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ లో సైంటిస్ట్ పోస్టులు

సీఎస్ఐఆర్–నేషనల్ ఎన్విరాన్ మెంటల్ ఇంజినీరింగ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ లో సైంటిస్ట్ పోస్టులు

సీఎస్ఐఆర్–సెంట్రల్ డ్రగ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ లో టెక్నికల్ అసిస్టెంట్, టెక్నీషియన్  పోస్టులు

యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో మైనింగ్ మేట్, వైడింగ్ ఇంజిన్ డ్రైవర్, బాయిలర్ కమ్ కంప్రెషర్ అటెండెంట్ తదితర పోస్టులు

ల్యాండ్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాలో పోర్ట్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు

ముంబై – ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ జియోమ్యాగ్నటిజంలో ప్రొఫెసర్, రీడర్, అసిస్టెంట్ డైరెక్టర్ తదితర పోస్టులు

""కష్టసుఖాలను సమానంగా అనుభవించినప్పుడే జీవితంలో మాధుర్యం తెలుస్తుంది" – రమణ మహర్షి

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## చరిత్రలో ఈ రోజు నవంబర్ 27

- భారతదేశ ఎనిమిదవ ప్రధానమంత్రి విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ మరణం – 2008
- ప్రఖ్యాతి గాంచిన హిందీకవి, అమితాబ్ బచ్చన్ తండ్రి అయిన హరి వంశ రాయ్ బచ్చన్ జననం – 1907
- లోక్‌సభ మొదటి స్పీకర్ జి.వి.మవాలాంకర్ జయంతి – 1888
- బ్రూస్ లీ పుట్టినరోజు (మార్షల్ ఆర్టిస్ట్, తత్వవేత్త, నటుడు, దర్శకుడు, నిర్మాత) – 1940
- ప్రముఖ హిందీ సంగీత దర్శకుడు బప్పీలహరి పుట్టినరోజు – 1952
- భారత క్రికెటర్ సురేష్ రైనా పుట్టినరోజు – 1986
- తెలుగు సినిమా ప్రముఖ హాస్య నటుడు రేలంగి వెంకట్రామయ్య మరణం - 1975

### ఆరోగ్యమిత్ర: ఇన్ఫెక్షన్ల నుండి లంగ్స్ ను ఎలా కాపాడుకోవాలి?




చలికాలంలో వాతావరణంలోని తేమ వలన ఎక్కువగా వైరస్ లు ఉత్పన్నమయి ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు వస్తాయని సీనియర్ పల్మనాలజిస్ట్ కన్సల్టెంట్, డా. టివిఎస్ స్వామి అన్నారు. ఆరోగ్యమిత్ర కార్యక్రమంలో చలికాలంలో ఇన్ఫెక్షన్ల నుండి ఊప్రితిత్తులను ఎలా కాపాడుకోవాలి? అనే అంశంపై డా. స్వామి మాట్లాడుతూ ముఖ్యంగా ఎవరికైతే రోగనిరోధక శక్తి ఉందో అలాంటివారికి ఊపిరితిత్తుల వ్యాధులు వస్తాయని అన్నారు. ప్రధానంగా గాలిలోకి చేరిన క్రిములు, ఫంగస్ లను పీల్చడం వలన జలుబు, గొంతునొప్పి, బ్రోన్కైటిస్, న్యుమోనియా వ్యాధులు సంక్రమిస్తాయని అన్నారు. చలికాలంలో ఎక్కువగా వచ్చే లంగ్ ఇన్ఫెక్షన్లు ఏవి? వ్యాధుల మధ్య తేడాలు ఎలా గుర్తించాలి? పిల్లలు, వృద్ధులు చలికాలంలో ఏ జాగ్రత్తలు తీసుకోవాలి? వైరల్ ఇన్ఫెక్షన్లకు సాధారణ చికిత్స ఏమిటి? ఫ్లూ వచ్చినప్పుడు యాంటీవైరల్ మందులు ఎంతవరకు పనిచేస్తాయి? మొదలైన అంశాలపై సమగ్రంగా వివరించారు డా. స్వామి.

## చరిత్రలో ఈ రోజు నవంబర్ 28

- అల్బేనియా స్వాతంత్ర్య దినోత్సవం – 1912
- వందేమాతరం రామచంద్రారావు మరణం ( స్వాతంత్ర్య సమరయోధుడు, రచయిత మరియు మాజీ ఎమ్మెల్యే) – 2001
- ప్రముఖ భారతీయ గాయకుడు, నటుడు కె.సి.డే మరణం – 1962
- ప్రముఖ తత్వవేత్త జ్యోతీరావ్ పులే మరణం - 1890

"అంతరాయాలు కలుగుతున్న కొద్దీ మన సంకల్పాన్ని మరింత దృఢం చేసుకుంటూ వెళ్లాలి" - మదర్ థెరెసా


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...



## రైతుమిత్ర: యాసంగి ఆముదం రకాలు, యాజమాన్య పద్ధతులు

ఆముదం పంటను దాదాపు 8 లక్షల హెక్టార్ల విస్తీర్ణం, 15 లక్షల టన్నుల ఉత్పత్తితో భారతదేశం మొదటి స్థానంలో ఉందని ఈ వారం రైతుమిత్ర కార్యక్రమంలో వ్యవసాయ నిపుణులు డా. కె. సదయ్య తెలియజేశారు. యాసంగిలో ఆముదం పంటను సాగు చేయడానికి అనుకూలమైన నేలల, విత్తన రకాలు, విస్తీర్ణం తగ్గడానికి గల కారణాల గురించి తెలిపారు. ఆముదం సాగులో వచ్చే తెగుళ్లు, పురుగుల నివారణ చర్యలు, విత్తనోత్పత్తి, విత్తన శుద్ధి, నీటి సస్యరక్షణ యాజమాన్యం గురించిన జాగ్రత్తలను వివరించారు. అనువైన విత్తన రకాలను ఎంచుకొని సరైన సమయంలో విత్తి నాణ్యమైన ఎరువులను వాడడం ద్వారా అధిక దిగుబడి, ఎక్కువ లాభం పొందవచ్చని రైతులకు సలహాలు, సూచనలు అందించారు.

## చరిత్రలో ఈ రోజు - నవంబర్ 29

- పాలస్తీనా ప్రజలతో అంతర్జాతీయ సాలిడారిటీ డే
- నండూరి ప్రసాద రావు (ప్రముఖ కమ్యూనిస్ట్ నాయకుడు) మరణం – 2001
- ఎన్ ఎస్ కృష్ణన్ జయంతి (భారతీయ సినీ నటుడు-హాస్యనటుడు, థియేటర్ ఆర్టిస్ట్, గాయకుడు ) – 1908
- థామస్ ఆల్వా ఎడిసన్ చే మొదటిసారి ఫోనోగ్రాఫ్ ప్రదర్శింపబడినది – 1877
- భారత పారిశ్రామికవేత్త, జె. ఆర్. డి.టాటా మరణం – 1993



## వ్యవసాయం: రబీ పంటలలో పోషక యాజమాన్యం

ప్రొఫెసర్ జయ శంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో టి-సాట్ వేదికగా ప్రసారమవుతున్న వ్యవసాయ కార్యక్రమంలో శనివారం రబీ పంటలలో పోషక యాజమాన్యం అనే అంశంపై శాస్త్రవేత్త డా. జి. విజయలక్ష్మి రైతులకు సూచనలు చేశారు. రబీ సీజన్ మార్చి లేదా ఏప్రిల్ వరకు ఉంటుందని, ప్రధానంగా నీటి పారుదల ద్వారా సాగు జరుగుతుందని అన్నారు. రబీ పంటల సాగులో అకాల వర్షాలతో నష్టం ఏర్పడటం వలన తగిన సస్య రక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ముఖ్యంగా వరికి ప్రత్యామ్నాయ పంటలుగా పెసర, మినుము, పుచ్చ జాతి పంటలు, బంతి, చామంతి పంటలను చేపట్టాలని అన్నారు. జీవన ఎరువులను పశువుల ఎరువుతో కలిపి పంట పొలాల్లో వేయడం వలన మొక్కలకు నత్రజని, భాస్వరం, పొటాష్ వంటి పోషకాలు అందుతాయని అన్నారు.

ఆశించడం వల్ల కాకుండా అర్హత సాధించడం వల్లనే దేన్నయినా పొందగలం" – ఎమర్సన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

# చరిత్రలో ఈ రోజు – నవంబర్ 30

- ప్రముఖ వృక్షశాస్త్రవేత్త, జగదీశ్ చంద్ర బోస్ జననం – 1858
- కన్యాశుల్కం నాటక కర్త, గురజాడ అప్పారావు మరణం – 1915
- కంప్యూటర్ భద్రతా దినం
- దక్షిణ భారతదేశానికి చెందిన సినిమా నేపథ్యగాయకురాలు వాణీ జయరామ్ జననం – 1945
- ప్రముఖ గాయని శోభారాజు పుట్టినరోజు – 1957
- భారతదేశ 12 వ ప్రధాని ఐ.కె.గుజ్రాల్ మరణం – 2012





All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

### వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణలో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్యలో

ప్రత్యక్ష కార్యక్రమాలు

నవంబర్ 24th Rythumithra

04:00PM – 05:00PM

నవంబర్ 26th Saagu Chattalu

04:00PM – 05:00PM

నవంబర్ 27th MANO MITHRA

04:00PM – 05:00PM

నవంబర్ 28th Aarogya Mithra

04:00PM – 05:00PM

నవంబర్ 29th Vyavasayam

04:00PM – 05:00PM

నవంబర్ 30th Spoorthy

11:00AM – 12:00PM



"గెలుపు నీడలాంటిది, వెలుగువైపు మన అడుగులు పడినప్పుడు దానంతట అదే మన వెంట వస్తుంది" – అబ్దుల్ కలాం

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| నవంబర్ 25th Horticulture04:00PM – 05:00PM<br>నవంబర్ 24 నుంచి నవంబర్ 30 వరకు<br>VYAVASAYAM SPECIAL 05:00AM – 06:00AM<br>నవంబర్ 24 నుంచి నవంబర్ 30 వరకు OSMANIA UNIVERSITY<br>08:30AM – 10:00AM నవంబర్ 24 నుంచి నవంబర్ 30 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>12:00PM – 01:00PM 03:00PM – 04:00PM<br>నవంబర్ 24 నుంచి నవంబర్ 30 వరకు CURRENT AFFAIRS<br>01:30PM – 02:00PM<br>నవంబర్ 24 నుంచి నవంబర్ 30 వరకు DR. BRAOU<br>02:00PM – 03:00PM<br>నవంబర్ 24 నుంచి నవంబర్ 30 వరకు TEACHER ELIGIBILITY<br>TEST 2026 05:00PM – 05:30PM 05:30PM – 06:00PM<br>06:00PM – 06:30PM 06:30PM – 07:00PM<br>నవంబర్ 24 నుంచి నవంబర్ 30 వరకు IBPS/RRB<br>07:00PM – 08:00PM 08:00PM – 09:00PM | నవంబర్ 24 నుంచి నవంబర్ 30 వరకు TEACHER ELIGIBILITY TEST<br>2026 05:00AM – 05:30AM 05:30AM – 06:00AM<br>06:00AM – 06:30AM 06:30AM – 07:00AM<br>నవంబర్ 24 నుంచి నవంబర్ 30 వరకు IBPS/RRB<br>07:00AM – 08:00AM 08:00AM – 09:00AM<br>నవంబర్ 24 నుంచి నవంబర్ 30 వరకు SIET 09:30AM - 10:00AM<br>10:00AM - 10:30AM 12:00PM - 12:30PM 01:30PM - 02:00PM<br>02:00PM - 02:30PM 03:00PM - 03:30PM 03:45PM - 04:15PM<br>నవంబర్ 30th AAROGYAMITHRA 11:00AM - 12:00PM<br>నవంబర్ 30th MANOMITHRA 12:00PM – 01:00PM<br>నవంబర్ 24 నుంచి నవంబర్ 30 వరకు DR. BROAU<br>12:30PM – 01:30PM నవంబర్ 24 నుంచి నవంబర్ 30 వరకు<br>CURRENT AFFAIRS 03:10PM – 03:35PM<br>నవంబర్ 24 నుంచి నవంబర్ 30 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS 05:00PM - 05:30PM<br>05:30PM - 06:00PM 09:00PM - 09:30PM<br>09:30PM - 10:00PM నవంబర్ 24 నుంచి నవంబర్ 30 వరకు<br>OSMANIA UNIVERSITY 10:00PM – 11:30PM |

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Md. Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; M. Narsinga Rao, Manager-Graphics/Animation;
B. Suryanarayana; Dr. N. Bhupal Reddy; Gangadi Sudheer ; M.V. Sowjanya; K. Raghavender Reddy

Watch Live
YouTube Subscribe https://www.youtube.com/tsatnetwork
LIKE US ON facebook https://www.facebook.com/tsatnetwork
Follow us on X https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play
DOWNLOAD ON THE App Store

Sri BODANAPALLY VENUGOPAL REDDY, CEO, T-SAT Network, Department of IT E&C, Government of Telangana State

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET